వినాయక చవితి శుభాకాంక్షలు
జనగామ జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు
మట్టి వినాయకుడిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం
ఇట్లు : శ్రీ గణేష్ భక్తుడు

ఆంధ్రజ్యోతి
జనగామ
శనివారం 7 సెప్టెంబరు 2024
5

వినాయక చవితి శుభాకాంక్షలు
లింగాలఘణపురం, నెల్లుట్ల గ్రామ ప్రజలకు, యువకులకు, మహిళలకు బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు...
మట్టి వినాయకుడిని పూజిద్దాం.... పర్యావరణాన్ని కాపాడుకుందాం...
With Best Compliments from...
చిట్ల జయశ్రీ - ఉపేందర్ రెడ్డి
Ex. MPP లింగాలఘణపురం.
మం॥ నెల్లుట్ల, జి॥ జనగామ

- నేడు వినాయక చవితి
- నవరాత్రులకు ముస్తాబైన మండపాలు
- కొలువు దీరనున్న గణనాథులు
- విగ్రహాలు, పత్రి, పూల విక్రయాలతో మార్కెట్లలో సందడి

ఆదిదేవుడి పూజకు వేళాయె



అమ్మకానికి సిద్ధంగా వినాయక విగ్రహాలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: మాతృమూర్తి పార్వతీదేవి చేతిలో పసుపు ముద్దగా అవతరించి 'పసుపు గణపతి'గా మనందరి తొలిపూజలు అందుకుంటున్న ఆదిదేవుడు.. విఘ్నేశ్వరుడి నవరాత్రి పూజలకు వేళయింది. సర్వ విఘ్నాలకు అధిపతి అయిన గణపయ్యను కొలిచేందుకు జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. శనివారం వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోనుండగా.. పత్రి, పూలు, పండ్లు, పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్లు బిజీగా మారాయి. జనగామ బస్టాండు నుంచి నెహ్రూ పార్కు, రైల్వే స్టేషన్, తహసీల్దార్ కార్యాలయ ప్రాంతాలు జనంతో కిక్కిరిసిపోయాయి. సరుకుల కొనుగోలు చేసే వారితో దుకాణాలు కిటకిటలాడాయి.

జోరుగా విగ్రహాల విక్రయాలు...

వినాయక విగ్రహాల విక్రయాలు జోరుగా సాగాయి. డిసెంబరు, జనవరి నెల నుంచే రాజస్థాన్‌కు చెందిన తయారీదారులు విగ్రహాలను తయారు చేయడం ప్రారంభించారు. ఒక్క అడుగు నుంచి 20 అడుగుల వరకు



మండపాలకు తరలుతున్న గణనాథులు

విగ్రహాలను అనేక ఆకృతులతో తయారు చేశారు. మట్టితో కూడా అనేక ఆకృతుల్లో విగ్రహాలు అందుబాటులోకి వచ్చాయి. కానీ ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకే మొగ్గు చూపుతున్నారు. రూ.20వేల వరకు విగ్రహాల కొనుగోళ్లకు వెచ్చిస్తున్నారు. అయితే గతంలో కంటే వ్యాపారం ఈసారి పర్వాలేదని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు మట్టి విగ్రహాల ధరలు రూ.15వేల వరకు పలుకుతుండగా మట్టి విగ్రహాలు కొనుగోలుకు ప్రజలు ముందుకు రావడం లేదని వ్యాపారులు అంటున్నారు.

డీజేలకు అనుమతి లేదు...

గణపతి నవరాత్రుల నేపథ్యంలో పోలీసులు మండపాల నిర్వహణకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, ఈసారి పీఎస్ కు రాకుండానే ఆన్‌లైన్ లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఇక ఉచిత విద్యుత్ కోసం విద్యుత్ శాఖ ముందస్తు అనుమతి పొందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదన్నారు. మండపాలను ప్రశాంతమైన స్థలంలో ఏర్పాటు చేయాలని, ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తే వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏదైనా అత్యవసరమైతే డయల్ 100లో పోలీసులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరపాలి

- రాజమహేంద్ర నాయక్, డీసీపీ, జనగామ.



నవరాత్రుల్లో ప్రతి ఒక్కరు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలి. శాంతియుత, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలి. డీజేలకు అనుమతి లేదు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉత్సవాలు నిర్వహించాలి. మండపాల కోసం దరఖాస్తు చేసుకోనివారు పోలీస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రతీ మండపంపై పోలీసుల నిఘా ఉంటుంది. నిబంధనలు అతిక్రమించే వారి పట్ల చర్యలు తీసుకుంటాం. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా సంతోషంగా వేడుకలు నిర్వహించాలి.



అమ్మకానికి సిద్ధంగా పత్రులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ రూరల్, సెప్టెంబరు 6: భారీ వర్షాల నేపథ్యంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల నేపథంలో ప్రజలు అత్యవసర పరిస్థితులోనే బయటకు రావాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, నష్టపోయిన రైతులను నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, నాయకులు బ్లోలం శారద, రేఖ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో సందడి చేసిన సుద్దాల అశోక్‌తేజ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: జాతీయ అవార్డు గ్రహీత, సినీ కవి, నటుడు డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ జనగామలో సందడి చేశారు. పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (పోపా), జనగామ రచయితల సంఘం (జరసం) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని కెమిస్ట్రీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా తన స్వీయ రచన 'శూద్ర గంగావతరణం' కావ్యాన్ని గానం చేశారు. దివి నుంచి శివడి జటాజూటం పై దూకిన గంగమ్మ భువిని ఎలా చేరిందనే విషయాన్ని ఆయన కావ్యంలో రాయడమే కాకుండా గానం చేసి వినిపించి వివరించి చెప్పి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో సామాజిక కళాకారుడు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, అయిలా సోమనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్, గడ్డం మనోజ్, అంబాల శివ, చిలుమోజు సాయి, వేముల సదానందం, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, శ్రీనివాస్, బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జనగామలో కవితాగానం చేస్తున్న సుద్దాల అశోక్ తేజ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్

బచ్చన్నపేట, సెప్టెంబరు 6: సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని, వారికి వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవులపై వెళ్లేందుకు అవకాశం లేదన్నారు. డెంగీ కేసులు నమోదవు తున్న దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల్లో పనిచేసే బాధ్యులకు వివరించి చైతన్యం చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీ హెచ్‌ఎస్ రామాంజనేయులు, వైద్యులు సూపరెండెంట్ శ్రీనివాస్, ప్రసన్నకృష్ణ, సృజన, మానస, సిబ్బంది తదితరులున్నారు.

గంజాయి పట్టివేత

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6: పోలీసుల వాహనాల తనిఖీలో భాగంగా డివిజన్ పరిధిలోని శివునిపల్లి రైల్వేస్టేషన్ ఎదురుగా ఓ యువకుడి వద్ద నుంచి రూ 1000 విలువచేసే 43.04 గ్రాముల, నాలుగు ప్యాకెట్ల గంజాయిని పట్టుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ ఎదురుగా పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన కలకోల రాకేష్ అనే యువకుడు తన చేతిలో బ్లూ కలర్ కవర్ పట్టుకొని రైల్వేస్టేషన్ నుంచి బయటకు వచ్చాడన్నారు. అప్పటికే రైల్వేస్టేషన్ ఎదురుగా ఘన్‌పూర్ -పాలకుర్తి రోడ్డుపైన పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో నిందితుడు అనుమానస్పదంగా పరుగెత్తే ప్రయత్నం చేశాడు. వెంటనే అక్కడ ఉన్న పోలీసులు నిందితుడిని పట్టుకొని విచారించగా హైదరాబాద్ మౌలాలిలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా గంజాం ఖని తరలిస్తున్న నిందితుడి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు...
సాయిశ్రీ జువెల్లర్స్
Cell : 9177917718, 9177917790
వెండి, బంగారు నగల వ్యాపారం 91.6 KDM
మా వద్ద ఆర్డరుపై వెండి, బంగారు ఆభరణములు

వినాయక చవితి శుభాకాంక్షలు
BUDDHA SHANKAR, Managing Director
అమృత మల్టీ స్పెషాలిటి హాస్పిటల్
24 గం॥ల వైద్య సదుపాయం కలదు
సెల్ : 7794011193

వినాయక చవితి శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ సిద్దం గణేష్‌కు 56వ జన్మదినము సందర్భంగా
(Dolphin Bakery - Subedari)
తేది: 07-09-2024 శనివారము
Cell : 9642924255, 8897668383

వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు
మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు మిత్రులకు మరియు పేయింటర్స్ సోదరులకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు
సెల్: 9396940862
NATRAJ ENTERPRIGES
CEMENT & IRON HARDWARE
Asian Paints, Shree Cement, J.K. Wall Putty Available
11-24-111/A, Deshipet Road, Warangal 506005. (T.S)

వినాయక చవితి శుభాకాంక్షలు
CELL: 9701275099, 8309966033
మారుతి డయాగ్నోస్టిక్ సెంటర్
HEAMOGRAM, PLATELET COUNT SUGAR, T3 T4, TSH & LIPID PROFILE
షుగర్ వ్యాధిగ్రస్తులకు FBS,PLBS పరీక్షలు చేయబడును
రెడ్డిపాలెం, ముగిలిచెర్ల రోడ్, వరంగల్

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చల్లా ధర్మారెడ్డి గారు
తేది : 08-09-2024 ఆదివారం రోజున పుట్టిన రోజు
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
With Best Compliments from...
నేతాని శ్రీనివాస్ రెడ్డి
BRS సీనియర్ నాయకులు, పరకాల.

వినాయక చవితి శుభాకాంక్షలు
గాయత్రి టిఫిన్స్

అశ్రునివాళి
మానవతామూర్తి, మంచితనానికి మారుపేరు, మమతానురాగాలకు, ప్రతిరూపం, మా అందరికి, ఆప్యాయత, అనురాగాలను పంచిన
శ్రీ పిన్నింటి దశరథరామారావు గారు
తేది: 08-09-2024 ఆదివారం
తేది: 09-09-2024 సోమవారం
తేది:10-09-2024 మంగళవారం
భార్య: పిన్నింటి విజయలక్ష్మి
కుమారుడు-కోడలు: పిన్నింటి నవీన్‌రావు - రాధిక
కూతురు-అల్లుడు: వాడపల్లి కవిత - ప్రభాకర్
మనుమలు - మనుమరాళ్లు
కీ॥శే॥ పిన్నింటి దశరథరామారావు గారు
తేది : 10-09-2024 మంగళవారం మధ్యాహ్నం : 12-30 నిలకు

వినాయక చవితి శుభాకాంక్షలు...
ఏకశిల హాస్పిటల్స్
తెలంగాణాలోనే (హైదరాబాద్ మినహా) మొట్టమొదటి సారిగా మన ఏకశిల హాస్పిటల్లో
కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం
డా.పి.ప్రవీణ్ రెడ్డి MD.,DM Sr.Nephrologist
డా.ఎమ్.నవీన్ కుమార్ DNB.,DM Nephrologist Transplant Physcian
డా.ఏ. రామ్ ప్రసాద్ రెడ్డి MS.,MCH Sr.Urologist
డా.ఎన్.శివ కుమార్ MS.,MCH Urologist
డా.వి. రమేష్ MD Sr.Anesthesist
08702503366,8978812333

సెల్‌ఫోన్ పోతే సీఈఈఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా


యువతి పోగొట్టుకున్న ఫోన్‌ను అందిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్‌క్రైం, సెప్టెంబర్ 6: సెల్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఈఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సీఈఈఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు సీసీఎస్‌పోలీసులు పట్టుకున్న సెల్‌ఫోన్‌లను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. దొంగతనం జరిగినా, పోగొట్టుకున్న ఫోన్ల ఆచూకీ తెలుసుకునేందుకు సీసీఎస్‌తోపాటు ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 7,427 సీఈఈఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు రాగా, 3,998 గుర్తించి అందులో 2,846 ఫోన్లను యజమానులకు అందజేశామన్నారు. ఈ వారం రోజుల్లో 102 ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే నంబర్ బ్లాక్ చేసి సీఈఈఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎఎస్‌ఐ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన

- డిక్లరేషన్ అమలు కోసం ఉద్యమం
- వివిధ పార్టీలు, సంఘాల పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

వడ్డేపల్లి, సెప్టెంబరు 6: ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన సాధ్యమవుతుందని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మహా ఉద్యమం, మరో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నేతలు, వక్తలు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు, సమగ్ర కులజనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం జరిగే ఉద్యమంలో బీఆర్ఎస్ ముందుంటుందన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే చూపిన మార్గంలో బహుజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు జరిగిన వరంగల్‌లో తెలంగాణ ఉద్యమం వల్ల వెనక్కి తగ్గారని అన్నారు. తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో బీసీ హక్కుల సాధన ఉద్యమం చేయాలని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. సకల సామాజికరంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ముందు నడుస్తుందని స్పష్టం చేశారు. చట్ట సభల్లో బీసీ వాటా కోసం రాష్ట్రంలో 400 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపర్చిన అంశాలను సాధించడం కోసం పూలే, బీఆర్ అంబేద్కర్, పేరియార్ రామస్వామి, కొండా లక్ష్మణ్‌బాపూజీ వంటి మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం నేత తిరుపతి, టీడీపీ నేత అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, ప్రజా సంఘాల నాయకులు దారం జనార్ధన్, కేడెల ప్రసాద్, గొల్లపల్లి వీరస్వామి, సోమ రామమూర్తి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, చింతకింది కుమారస్వామి, సారంగపాణి, గురిమిళ్ల రాజు, చింతం ప్రవీణ్‌కుమార్ కోండ్ర నర్సింగరావు, చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రూ.27 క్వింటాళ్ల రైస్ స్వాధీనం

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 6: హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేటలో రూ.71వేల విలువ కలిగిన 27 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్.యుగంధర్ అనే వ్యక్తి అమ్మవారిపేటలో తన కోళ్లఫామ్‌లో నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్‌ను శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం యుగంధర్‌ను మడికొండ పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్.రవికుమార్ ధ్రువీకరించారు.

9న వరంగల్ నగరానికి సీఎం


బాలసముద్రం, సెప్టెంబరు 6 : సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 9న వరంగల్ నగరానికి రానున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 9 తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆర్ట్స్ కాలేజీకి చేరుకుంటారన్నారు. నయీంనగర్ బ్రిడ్జిని, కాళోజీ కళాక్షేత్రంకు ప్రారంభిస్తారన్నారు.

చాక్‌పీసులపై వినాయకుల చిత్రీకరణ



చెన్నారావుపేట, సెప్టెంబరు 6: మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఉపాధ్యాయురాలు కాచ వరపు సంధ్య చాక్‌పీసులపై వినాయక దేవుళ్లను శుక్రవారం చిత్రీకరణ చేశారు. తన మైక్రో ఆర్టిస్టుతో వినాయక దేవుళ్ల చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. ఏకో ఫ్రెండ్లీ గణేష్, జై గణేష్.. అనే నినాదాలను చాక్‌పీసులపై చిత్రీకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంధ్యను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డిలో పాటు పలువురు ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్, కృష్ణమోహన్, వల్ల వేణు, భద్రు, వైనాల రాజు, జున్నూతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజారాణి, సృజన, పొగాకుల రోజా, కేతిడి గౌతమి, దొంతి స్రవంతి, లక్క శ్రావణి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.







WANTED
★ హన్మకొండ, కొత్తూరుజెండాలో 60 సం॥ల కట్టిన మంచంపై నున్న వ్యక్తికి అన్ని పనులు చేయుటకు పురుషులు/భార్యాభర్తలు ఇంటి, వంట పని చేస్తూ ఓపిక ఉన్న వారు కావలెను. సం॥ప్ర॥ 9908351387
AJW-199173

WANTED
★ ప్రముఖ కాలేజ్ హాస్టల్లో పని చేయుటకు అనుభవం కలిగిన వంట మాస్టర్ (మగ), మరియు లేడీ వార్డెన్స్ (ఫుల్‌టైమ్) కావలెను. సం॥ప్ర॥ 6305190609, 7386976303
AJW-199174

WANTED
★ వరంగల్, పరకాల, భూపాలపల్లి, కాటారం, ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, జనగాం.TGYT న్యూ బ్రాంచ్‌ల నందు ASM,SSM,SM,PA,IC. పోస్టులకై 10 to డిగ్రీ చదివిన స్త్రీలు మరియు పురుషులు కావలెను. సం॥ప్ర॥ 9492505566
AJW-5728

WANTED
★ మట్వాడ దగ్గర Function Hall లో పని చేయుటకు Experience ఉన్నా Manager కావలెను.13,000. Watchmen కావలెను జీతం 10K. సం॥ప్ర॥9246899594
AJW-00

WANTED
★ పని చెయుటకు సిస్టర్స్, ఆయాలు 3 Shifts (షిఫ్ట్) కావలెను. 8K. కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బీకేస్ లైఫ్ హాస్పటల్, కాకాజీ కాలనీ, రోడ్ నెం.1, హన్మకొండ. సం॥ప్ర॥ 9989510003
AJW-199094

WANTED
★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.,LTD. సంతోషిమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363
AJW-199178

వెంటనే కావలెను
★ మా సెక్యూరిటీ ఆఫీస్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అనుభవం గల ఆఫీస్ అసిస్టెంట్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను జీతం:10,000 to 15,000 + ESI, EPF. సం॥ప్ర॥ 6309922608, 9848022608
AJW-0425

ఉద్యోగ అవకాశాలు
★ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కాజీపేట, బ్రాంచ్ నందు మార్కెటింగ్ మరియు రికవరీలో పని చేయుటకు (Male) ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్, వయస్సు : 30 సం॥లలోపు, అర్హత : ఏదైన డిగ్రీ. సం॥ప్ర॥ 1-1-3,4, 2nd Floor, Opp : REC Petrol Pump, Main Road, Kazipet. Cont : 9676033301
AJW-14267

PLOT FOR SALE
★ హన్మకొండ, బాలసముద్రంలోని పార్కు ఎదురుగా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, 392 చ॥గల ప్లాటు (82 పొడవు) 43 ఫీట్ల రోడ్‌సైడ్ ప్లాటు అమ్మబడును. సెల్ : 9866455449, 9849071388
AJW-199177

PLOT FOR SALE
★ HNK Kits, కాలేజ అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గరలో 466 చ॥గ ప్లాటు(40x105) అమ్మబడును. సం॥ప్ర॥ 9553255936.
AJW-199018

FLAT FOR SALE
★ సుబేదారి రెవెన్యూ కాలనీ, శ్రీరామాలయం తర్వాత ఎడమ వైపు కొత్త అపార్ట్‌మెంట్ 2876 చ.అ. ఇండిపెండెంట్ Flats 3 బెడ్ రూంలు, హాలు, కిచెన్ అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 7793905045, 9603091861
AJH-531

KUDA PLOTS FOR SALE
★ Cityకి అతి దగ్గరలో GWMC పరిధిలో వెంటనే ఇళ్ళు నిర్మించుకునే KUDA PLOTS అమ్మబడును. N, E, W, Facingలో కలవు. సం॥ప్ర॥ 9666864866
AJW-199095

COMMERCIAL SPACE FOR RENT
★ 2250 Sft. Fully Furnished Office Space Available for Rent. NGO's Colony Main Road Near Sumangali Function Hall. Cont: 9502299500, 9849155229
AJW-199092

మిని కన్వెన్షన్ హాల్ లీజుకి ఇవ్వబడును
★ నాయింనగర్ Main Road రంగుబార్ ఎదురుగా ఉన్న టీ మీడియా హౌజ్ మిని కన్వెన్షన్ హాల్ లీజుకి ఇవ్వబడును. (50 to 100 Capacity A/c) Cont: 9700999786, 6301616123
AJW-199019

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-199061

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు

TO-LET / RENT
★ 3 BHK Residence 2400 sft Semi furnished as per vastu, Lift & Generator, Car Parking available for rent @ Reddy Colony Near vikas H.School, HNK. 8886996262
AJM-12142

TO-LET
★ 250 sft గల 2 షట్టర్స్ రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు షాపులకు, గోడావునులకు, వర్కు షాపులకు గాని కిరాయికి ఇవ్వబడును సెల్: 984823809
AJW-199019

SITUATION VACANT
★ వరంగల్ ఆఫీస్‌లో పనిచేయుటకు (Male / Female) Part Time / Full Time) కావలెను. ఆసక్తి గల వారు 98480 73605
AJH 0893

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజ్‌లు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర: 7989775119
AJH-002800



సహృదయ సర్వీస్ హోమ్
హంటర్ రోడ్, విష్ణుప్రియ గార్డెన్, విద్యుత్ నగర్ ఫేజ్ - II, హన్మకొండ.
విశ్రాంతి ఉద్యోగులు, వృద్ధులు, పేషంట్లకు విశాలమైన భవనం, ప్రశాంత వాతావరణం, 24 గం॥ ఆయా, నర్సు, డాక్టర్ సేవలు కలవు.
సంప్రదించండి : 9701046223

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి





ఎంజేపీ ఆర్‌సీవోగా రాజ్‌కుమార్ నియామకం


వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను ఎం.రాజ్‌కుమార్‌కు అప్పగిస్తూ ఎంజేపీటీ గురుకులాల కార్యదర్శి బి.సైదులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఆర్‌సీవో వై.మనోహర్‌రెడ్డి అనారోగ్య కారణాలతో తనను రీవోక్ చేయాల్సిందిగా కోరడంతో రాజ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సెక్రెటరీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా రాజ్‌కుమార్.. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని ఎంజేపీటీ బాయ్స్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐల్లో నాలుగో దశ ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 ఉదయం 11గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని రోజువారి మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11 నుంచి 20 వరకు ప్రతీ రోజు సంబంధిత ఐటీఐలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: ఆయనో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈయన పేరు గౌరిశెట్టి రాజన్న గెజిటెడ్ హెడ్మాస్టర్. అయితేంటని అంటారా...? హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రం వాసి అయిన ఈయన తండ్రి గౌరిశెట్టి గోవర్దన్ ఇక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. తర్వాత గౌరిశెట్టి రాజన్న ఇదే పాఠశాలలో చదుకున్నారు. ఇప్పుడు అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇంతే కాదు.. రాజన్నకు ముగ్గురు సంతానం ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించడం విశేషం. వంశీధర్, శాంతిప్రియ, సాయికృష్ణలు ఇక్కడే చదువుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలకే ప్రధానోపాధ్యాయుడు అయిన రాజన్న దాతల సహాయంతో పాఠశాల చుట్టూ ప్రహరీగోడతో పాటు గేటను ఏర్పాటు చేశారు. కాగా, ఈయన ప్రభుత్వానికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు కోసం దరఖాస్తు చేసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్రంలోని ఇలాంటి సేవలు అందించిన వారికి ప్రత్యేకంగా ఫోర్‌రన్నర్స్ పేరుతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం అందజేస్తారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవంలో గౌరిశెట్టి రాజన్నను ఉత్తమ ఉపాధ్యాయుడి సత్కారంతో గౌరవించారు.



హనుమకొండ నడిబొడ్డున ఉన్న పద్మాక్షిగుట్ట చుట్టూ విరివిగా వెలసిన నిర్మాణాలు



వరంగల్ బస్‌స్టేషన్ సమీపంలోని గోవిందరాజుల ఆలయం చుట్టూ నిర్మితమైన భవనాలు, నిర్మాణాలు

దేవుడి మాన్యాలనూ దోచేశారు!

● వరంగల్ నగరంలో యథేచ్ఛగా ఆలయాల భూములు కబ్జా ● 17 ఆలయాలకు చెందిన 350ఎకరాల హాంఫట్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయుల రాజధానిగా వెలుగొందిన వరంగల్‌లో అనేక పుణ్యక్షేత్రాలున్నాయి. అంతేకాదు కాకతీయులకు పూర్వం నిర్మించిన ఆలయాలు కూడా ఎన్నో ఉన్నాయి. భద్రకాళి ఆలయం, వెయ్యి స్తంభాల గుడితో పాటు పద్మాక్షిమాత ఆలయం, సిద్ధేశ్వరాలయం, జలేశ్వరాలయం, ఎర్రగట్టు లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వరాలయం, శ్రీరంగనాయక ఆలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు అనేక ఆలయాలకు నిలయం వరంగల్. ఈ చారిత్రత్మక ఆలయాల పోషణ కోసం పూర్వమే ఎకరాలకొద్ది భూములను కేటాయించారు. టెంపుల్ సిటీగా వరంగల్ మహానగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలోనే కబ్జాకోరులు ఆయలయాల మాన్యాలపై కన్నేసి దోచేస్తున్నారు. దీంతో వందల ఎకరాల భూములు మాయమవుతున్నాయి.

కబ్జా కోరల్లో ప్రముఖ ఆలయాల భూములు

వరంగల్ మహనగరంలో వెయ్యికి పైగా ఆలయాలున్నాయి. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలతో పాటు స్థానికులు నిర్మించుకున్న ఆలయాలు, ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న దేవాలాయలున్నాయి. వీటిలో అనేక ప్రముఖ ఆలయాలు దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నాయి. అయితే దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న అనేక ఆలయాల భూములు కబ్జాలకు గురవుతున్నాయి. ప్రధానంగా హనుమకొండ పట్టణ నడిబొడ్డున ఉన్న పద్మాక్షిమాత ఆలయ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ ఆలయానికి సంబంధించి సర్వే నెంబర్లు 901, 902, 903, 904, 905, 906, 535, 890/బీ, 880లలో మొత్తం 72.23ఎకరాలున్నాయి. వీటిలో 8.20ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ఇందులో ఆరుగురు ప్రముఖులు దేవాలయ భూమిని అక్రమించుకుని దర్జాగా ఇళ్లు నిర్మాణం చేసుకున్నారు. ఈ అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేశారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే పద్మాక్షి గుట్టకు సంబంధించిన 78.30ఎకరాల భూములు ఉండగా, ఈ భూములను పోరంబోకుగా మార్చారు. వీటిలో సుమారు 18ఎకరాలకు పైగా కబ్జాకు గురైంది. అలాగే హనుమకొండలోని సిద్దేశ్వరాలయానికి సంబంధించిన సర్వే నెం.882లో 24.03ఎకరాల భూమి ఉంది. ఇందులో 9గుంటల స్థలం ప్రముఖ విద్యాసంస్థల యాజమాని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. అలాగే కాజీపేటలోని మెట్టుగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ భూములు 59.07ఎకరాలు ఉండగా 1.39ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. అలాగే మాత మునులపాటి వీరపిచ్చమాంబ పీఠంకు చెందిన సర్వే నెం. 879లో 1.14ఎకరాల భూమి ఉండగా, 10గుంటల భూమిని ఆరుగురు ఆక్రమించుకున్నట్టు దేవాదాయశాఖ గుర్తించింది.

హన్మద్గిరి రంగనాయకస్వామి ఆలయం (పెద్ద కోవెల) సర్వే నెం.552, 592/1, 807లలో 13.34 ఎకరాల భూమిలో 9.13ఎకరాల భూమిని 34మందికి పైగా ఆక్రమించుకుని పక్కా ఇళ్లు, భవనాలు నిర్మించుకున్నారు. వరంగల్ మట్టేవాడలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి 4.21ఎకరాల భూములున్నాయి. ఈ భూముల్లో 1.11ఎకరాలను ఆక్రమించుకుని విద్యాసంస్థలు, ఫంక్షన్‌హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించుకున్నారు. అలాగే వరంగల్ గోవిందరాజుల గుట్ట మొత్తం 5.25ఎకరాల్లో విస్తరించి ఉండగా సుమారు 2.25ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. వరంగల్ రామన్నపేటలోని శ్రీమల్లికార్జునస్వామి (కుంటిభద్రయ్య) గుడికి 10ఎకరాల భూమి ఉంటే 8.10ఎకరాలు ఆక్రమణకు గురైంది. అలాగే రంగంపేటలోని హనుమాన్ గుడి5.38ఎకరాల భూమి ఉంటే మొత్తం భూమి స్వాహా చేశారు. అలాగే ఖిలా వరంగల్‌లోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయానికి 3.09ఎకరాల భూమి ఉంటే 33గుంటల భూమిని కబ్జాకోరులు అక్రమించారు. దేశాయిపేటలోని శ్రీరంగనాయకస్వామి ఆలయానికి చెందిన 19.19ఎకరాల భూములు ఉంటే 7.35ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. రంగాశాయిపేటకు చెందిన శ్రీసీతారామచంద్ర ఆలయానికి 22.29ఎకరాల భూములు ఉండగా, వీటిలో విలువైన 554.15చదరపు గజాల స్థలం అక్రమణకు గురైంది.

హనుమకొండ జిల్లా మడికొండలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయానికి చెందిన 470.34ఎకరాల భూములు ఉంటే, వాటిలో 264.34ఎకరాల భూములను స్వాహ చేశారని దేవాదాయశాఖ గుర్తించింది. అలాగే హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 12.30ఎకరాల భూములు ఉండగా, 3.06ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. హనుమకొండలోని జగదీష్‌మందిర్‌కు చెందిన 15.21ఎకరాల భూములన్నీ స్వాహా చేశారు. హనుమకొండ రాగన్నద్వరాజలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన 4.33ఎకరాల భూములు ఉండగా, వీటిలో 1.38ఎకరాల అత్యంత విలువైన భూములు కబ్జాకు గురయ్యాయి. మడికొండలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన 9.04ఎకరాల భూముల్లో 1.36ఎకరాల భూములను మాయం చేశారు. వీటితో పాటు వరంగల్‌లోని భోగేశ్వరాలయం, దుర్గేశ్వరాలయం, రాజ్‌పుత్ కాలనీలోని రామాలయం, హనుమకొండలోని శ్రీజలేశ్వరాలయం, చింతగట్టు సమీపంలోని బోడగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమైనట్టుగా ప్రచారం జరుగుతోంది. ఇలా నగరంలోని ప్రముఖ ఆలయాలకు సంబంధించిన సుమారు 350 ఎకరాల నుంచి 500 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్టు అంచనా వేస్తున్నారు. రూ.వేల కోట్ల విలువైన భూములు కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వం దృష్టి సారించటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలోని ఆలయ భూములకు విముక్తి కల్పించాలని పలువురు కోర్టులో, లోకాయుక్తాలో కేసులు వేశారు.

నగరంలో దేవాదాయశాఖ గుర్తించిన ఆక్రమణలకు గురైన ఆలయ భూములివీ..

ఆలయం	ప్రాంతం	భూములు	కబ్జా భూమి
పద్మాక్షి ఆలయం	హనుమకొండ	72.23ఎకరాలు	8.20ఎకరాలు
సిద్ధేశ్వరస్వామి ఆలయం	హనుమకొండ	24.03 ఎకరాలు	0.09ఎకరాలు
ఎర్రగట్టు శ్రీశెంకటేశ్వరస్వామి	హసన్‌పర్తి	12.30ఎకరాలు	3.06ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి	మడికొండ	470.34ఎకరాలు	264.34ఎకరాలు
రంగనాయకస్వామి-పెద్దకోవెల	హనుమకొండ	13.34ఎకరాలు	9.13ఎకరాలు
శ్రీజగదీష్ మందిర్	హనుమకొండ	15.21ఎకరాలు	15.21ఎకరాలు
వీరపిచ్చమాంబ పీఠం	హనుమకొండ	1.14ఎకరాలు	0.10ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి	రాగన్నదర్వాజ	4.33ఎకరాలు	1.38ఎకరాలు
శ్రీవేణుగోపాలస్వామి ఆలయం	మడికొండ	9.04ఎకరాలు	1.36ఎకరాలు
శ్రీమెట్టు రామలింగేశ్వరస్వామి	మడికొండ	59.07ఎకరాలు	1.39ఎకరాలు
శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయం	రామన్నపేట	10.00ఎకరాలు	8.10ఎకరాలు
శ్రీహనుమాన్ గుడి	రంగంపేట	5.38ఎకరాలు	5.38ఎకరాలు
శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం	రామన్నపేట	5.06ఎకరాలు	4.24ఎకరాలు
శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి	ఫోర్టు వరంగల్	3.09ఎకరాలు	0.33ఎకరాలు
శ్రీవేణుగోపాలస్వామి ఆలయం	మట్టెవాడ	4.21ఎకరాలు	1.21ఎకరాలు
శ్రీరంగనాయక ఆలయం	దేశాయిపేట	19.19ఎకరాలు	7.35ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి గుడి	రంగశాయిపేట	26.29ఎకరాలు	554.15చ.గ.

దేవుడికి భూమి దక్కేదెప్పుడో?

వరంగల్ నగరంలోని ఆలయ భూములు కబ్జాకోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. కబ్జా భూముల్లో విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాళ్లు, వెంచర్లు, అపార్ట్‌మెంట్లు నిర్మించారు. వేల కోట్ల రుపాయల భూములు కబ్జాలకు గురవుతున్నా స్వాధీనం చేసుకునేందుకు దేవాదాయ శాఖ దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా వరకు అక్రమణల్లో బడా బాబులు.. విద్యాసంస్థలు అధిపతులు, వ్యాపార వేత్తలతో పాటు ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే నేతలు కూడా ఉన్నారు. దీంతో అక్రమ కట్టడాలపై దేవాదాయశాఖ కొరడా ఝుళిపించలేకపోతుందనే చర్చ జరుగుతోంది. అంతేకాకుండా చాలా వరకు ఆలయ భూములపై కోర్టుల్లో కేసులు, లోకాయుక్తలో ఫిర్యాదులున్నాయి. ఇవన్నీ ఎప్పుడు పరిష్కారమవుతాయో ఎప్పుడు దేవుడికి భూమి దక్కుతుందో అనే ఉత్కంఠలో భక్తులున్నారు. నగరానికి చెందిన ఎమ్మెల్యే కొండా సురేఖ దేవాదాయశాఖ మంత్రిగా ఉండటంతో మహనగరంలోని అక్రమణలకు గురైన దేవాలయాల భూములకు విముక్తి కల్పించేందుకు చొరవ చూపాలని భక్తులు మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నష్టం అంచనాలకు తక్షణమే చర్యలు చేపట్టాలి

● అడవిలో జరిగిన విపత్తును కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్తాం ● మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ● ములుగుజిల్లాలో పర్యటన



తాడ్వాయి - మేడారం అడవుల్లో ప్రకృతి విధ్వంసంతో నేలరాలిన చెట్లను పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎంపీ రాజేందర్

తాడ్వాయి, సెప్టెంబరు 6: భారీ వర్షాలతో జరిగిన నష్టంపై అంచనా వేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన తాడ్వాయి మండలం జలగలంచవాగును పరిశీలించారు. అనంతరం తాడ్వాయి-మేడారం అడవుల్లో ఇటీవల విధ్వంసానికి గురైన అటవీ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి అటవీశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందలకాలం నాటి భారీ వృక్షాలు సైతం నేల రాలాయని, 500ఎకరాల్లో లక్షకుపైగా చెట్లు నేలరాలి ఉంటాయని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఏ జాతి మొక్కలైతే విధ్వంసానికి గురయ్యాయో మళ్లీ ఆజాతి మొక్కలను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఎప్పుడూ ఇలాంటి విపత్తు జరగలేదని, ఈవిషయాన్ని కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జరిగిన విపత్తును దేశం ఒక పాఠ్యాంశంగా తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. వరదల కారణంగా పేదలు, రైతులు నష్ట పోయిన వివ రాలను అడిగి తెలుసు కోవడానికి ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింద ని అన్నారు. ఈటల వెంట మాజీ ఎంపీలు గరికపాటి మోహన్‌రావు, అజ్మీరా సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, ధర్మారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా ప్రహ్లాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు బర్తపురం నరేష్, మల్లెల రాంబాబు, సలేందర్, పాపా రావు, సిద్దబోయిన సురేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పొలాల్లో ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగింపజేయాలి : ఈటల

గోవిందరావుపేట : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వారిని ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటన మాత్రమే చేసిందని, అధికారులతో క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపించి తక్షణమే సాయాన్ని అందజేయాలని, పొలాల్లో వేసిన ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగింపజేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా శివారులో గుండ్లవాగు వరదకు దెబ్బ తిన్న వరిపొలాలను పలువురు బీజేపీ నేతలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. గతంలో గుండ్లవాగు ప్రాజెక్టుకు బుంగ పడటంతో కోతకు గురై, ఇసుక మేటలు వేసి వందలాది ఎకరాలు దెబ్బతిన్నాయని, రూ.5వేల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చుచేసి భూములను సాగుకు యోగ్యంగా మలుచుకుంటే వరదలతో మళ్లీ మేటలు వేశాయని, దీంతో రైతులు తీవ్ర వేదన చెందుతున్నారన్నారు. ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ఇవ్వడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మేటలు వేసి, కోతకు గురైన పొలాలను సాగుకు యోగ్యంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండ్లవాగుకు ఇరువైపులా కరకట్ట నిర్మించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా వరద బాధితులను ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, అజ్మీరా ప్రహ్లాద్, ఏనుగు రవీందర్‌రెడ్డి, జినుకుల కృష్ణాకర్‌రావు, శీలమంతుల రవీంద్రాచారి, భరతాపురం నరేష్, తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, కొత్త సుధాకర్‌రెడ్డి, రుద్రారపు సురేష్, జాడి వెంకట్, నామవరపు విజయలక్ష్మి, కొత్త సురేందర్, నగరపు రమేష్, కర్ర సాంబశివరెడ్డి, చంద జ్యోతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



రైతుతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఉధృత గోదావరిని దాటలేక..

- తెలంగాణలో నిలిచిపోయిన మావోయిస్టులు
- ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్

హైదరాబాద్/చర్ల, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో భద్రతా బలగాల నుంచి తప్పించుకునేందుకు తెలంగాణలోకి వచ్చిన మావోయిస్టులు.. ఇక్కడా గాలింపు తీవ్రం కావడంతో తిరిగివెళ్లే ప్రయత్నం చేశారు. కానీ.. గోదావరి ఉధృతి వారికి అడ్డుగా మారింది. ఫెర్రీ పాయింట్ల వద్ద పోలీస్ నిఘా, కూంబింగ్ ముమ్మరం చేయ టడంతో తప్పించుకునే మార్గం లేకపోయింది. భద్రాది కొత్తగూడెం జిల్లా కరకగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో బలగాల నుంచి తప్పింటచుకోవడంతో పాటు తెలంగాణలో పట్టు సాధిం చేందుకు వీరు వేసవిలో గోదావరి నది దాటి వచ్చారు. ఇప్పు డు అదే గోదావరిని అధిగమించలేక ప్రాణాలు కోల్పోయారు.

కాగా, గురువారం నాటి ఎన్‌కౌంటర్‌లో భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు (బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ సభ్యులు ఆరుగురు మృతిచెందిన సంగతి తెలిసిందే. మణుగూరు లోకల్ గెరిల్లా స్క్వాడ్ (ఎల్జీఎస్) కార్యదర్శి వీరన్న అలియాస్ లచ్చన్న, ఆయన భార్య, మణుగూరు ఎల్జీఎస్ కమాండర్ పూనం లక్కి సహా మరో నలుగురు చనిపోయారు. లచ్చన్న నేతృత్వంలో దళం తెలంగాణలోకి మే నెలలోనే వచ్చింది. బలగాలకు చిక్కకుండా సంచరించింది. అయితే, తెలంగాణ పోలీస్‌లు వారి కదలికలను పక్కాగా పసిగట్టడంతో కరకగూడెం ఎన్‌కౌంటర్ జరిగింది. మరో టవైపు ఈ ఏడాది 6 నెలల్లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో 100 మందిపైగా మృతి చెందారు. 300 మంది లొంగిపోయారు. 250 మంది వరకు అరెస్టయ్యారు. ఛత్తీస్‌గడ్‌లో కొంతకాలంగా భద్రతా బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో దాడులు చేస్తున్నాయి. ఇటు ఒడిసా, తెలంగాణ, ఏపీలోనూ కట్టుదిట్టం చేయడంతో మావోయిస్టులు తప్పించుకునే వీల్లేకపోతోంది. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో అన్ని రాష్ట్రాల పోలీస్‌లు కూంబింగ్‌లతో మావోయిస్టుల స్థావరాలకు చేరువవుతుండడంతో అగ్ర నేతలు సురక్షిత స్థావరాల కోసం చూస్తున్నారు. నారాయణపుర్, బీజాపుర్, కాంకేర్ నుంచి కీలక నేతలు మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్‌తో పాటు తెలంగాణ వైపు వచ్చారన్న సమాచారంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. కేంద్ర కమిటీలో చాలామంది వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

ఇబ్బందికరంగా మారిన విభేదాలు

తెలుగు రాష్ట్రాలకు చెందిన నీల్సోను ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చాక.. మావోయిస్టు పార్టీలో విభేదాలు తీవ్రమైనట్లు సమాచారం. దళంలో ఎవరు ఇన్‌ఫార్మర్, ఎవరు కాదు అన్న విషయంలో సందేహాలు నెలకొన్నాయి. రఘునాథపాలెం ఎన్‌కౌంటర్ సైతం ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే జరిగిందని పార్టీ ప్రకటించింది. తెలంగాణ- ఏపీ కేడర్‌లోనే కోవర్టులు ఎక్కువగా ఉన్నారన్న ప్రచారం ఉంది. అందుకే, వీరిని హిడ్మా తమ గ్రూప్‌తో దూరంగా ఉంచుతున్నారని తెలిసింది. కొద్ది రోజుల కిందట హిడ్మా బెటాలియన్ కేడర్లు కేంద్ర కమిటీ సభ్యుడైన చంద్రన్న టెంట్‌పై రాత్రివేళ దాడి చేసినట్లు సమాచారం. ఓవైపు పోలీసు క్యాంపులు, ఎన్‌కౌంటర్లు, మరోవైపు కేడర్ దూరం అవుతుండడం పార్టీని ఇరకాటంలో నెట్టేస్తున్నాయి.

విడిపోయి పట్టు కోల్పోయి..

విభేదాలు, ఎన్‌కౌంటర్లు, ఇతర పరిణామాలతో కొంత కాలంగా మావోయిస్టులు బృందాలుగా ఏర్పడి సంచరిస్తున్నారనే చర్చ సాగుతోంది. 30 నుంచి 50 మంది బృందాల్లో నేడు 10 మందే ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్లకు చిక్కుతున్నారని తెలుస్తోంది. కరకగూడెంలో ఏడుగురు, బీజాపూర్, దంతెవాడలో 10-15 మంది సభ్యులే ఉండడం గమనార్హం. ఏప్రిల్‌లో కర్రి గుట్టలపై జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉన్నారు. మావోయిస్టులు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే బలగాలకు చిక్కుతున్నట్లు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో రెండు రోజుల్లో ఇద్దరు అగ్రనేతలు మృతి చెందారు. వీరిలో పార్టీలోని నాయకులు, సభ్యులకు దిశానిర్దేశం చేసే మొదటి తరం నాయకుడు రణదేవ్ దాదా ఉన్నారు. లచ్చన్న మృతి తెలంగాణలో మావోయిస్టు పార్టీకి కోలుకోని దెబ్బగా చెబుతున్నారు.

తెలంగాణలో అడుగుపెట్టనివ్వతం : డీజీపీ జితేందర్

తెలంగాణలో మావోయిస్టులను అడుగు పెట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సీఎం.. ఉట్టి మాటలు కట్టిపెట్టు..

- వరద బాధితులకు ఆర్థిక సాయం అందించాలి
- ఎంపీ ఈటల రాజేందర్

మరిపెడ/మరిపెడ రూరల్, సెప్టెంబరు 6: సీఎం రేవంత్‌రెడ్డి ఉట్టి మాటలు కట్టిపెట్టి.. తక్షణమే వరద బాధితులకు ఆర్థిక సహాయం ఇవ్వాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంతండా ఆకేరు వరదబాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి నిత్యావసర సరకులను అందచేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీతారాంతండావాసులు అర్ధరాత్రి ఉప్పెనలా వచ్చిన ఆకేరు వరదకు ఇళ్లమునిగి సర్వం కోల్పోయారని, కట్టుబట్టలతో మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ తండాకు వచ్చి బాధితులను పరామర్శించినప్పటికీ, ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి అందివ్వకపోవడం శోచనీయమన్నారు. వరద బాధితులను పరామర్శించి రేవంత్‌రెడ్డి ఉట్టిమాటలు చెప్పి వెళ్లారని ఆరోపించారు. ఇప్పటికైనా బాధితులకు పరిహారం ఇవ్వాలన్నారు. లేకుంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరన్నారు. మరిపెడ మండలంలోని భారీ వర్షానికి నష్టపోయిన బీచ్‌రాజ్‌పల్లి, ఉల్లేపల్లి, పురుషోత్తామాయగూడెం, బాల్నిధర్మారం, సీతారాం, భూక్యా తండాల ప్రజలకు బీజేపీ తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈటల వెంట జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్, బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ మార్తినేని ధర్మరావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు వైవీ రావు, స్థానిక నేతలు గంగాధర్, లింగంనాయక్, సుధాకర్, భాస్కర్, జనార్దన్ ఉన్నారు. అనంతరం మరిపెడలోని కార్గిల్ స్థూపం దగ్గర అమర జవాన్లకు నివాళులర్పించారు.



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఈటల రాజేందర్

బొగత సందర్శన పునఃప్రారంభం

వాజేడు, సెప్టెంబరు 6: తెలంగాణ నయాగరా బొగత జలపాతం సందర్శనను శనివారం నుంచి పునఃప్రారంభిస్తున్నట్లు ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 31 నుంచి భారీ వర్షాల కారణంగా జలపాతం సందర్శనను ఫారెస్టు అధికారులు నిలిపివేశారు. ఈనేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తిరిగి పర్యాటకులను సందర్శనకు అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకులు ఈతకొలనులో దిగేందుకు అనుమతులు లేవని, కేవలం సందర్శనకు మాత్రమే అనుమతి స్తున్నట్లు ఆయన తెలిపారు. బొగత వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండటంతో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మక్కలకు మస్తు గిరాకీ

ఏనుమాములలో క్వింటా రూ.3,015 పలికిన ధర

వరంగల్ వ్యవసాయం, సెప్టెంబరు 6: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న (మక్క)లకు గిరాకీ పలుకుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మార్కెట్లో మక్కలు క్వింటా ధర రూ.3015 పలికగా గతంలో ఇంత ధర ఎప్పుడూ పలకలేదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. హనుమకొండ జిల్లా నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన సురావు కిషన్‌రావు 116 బస్తాల మక్కలు అమ్మకానికి తీసుకుని రాగా హెచ్‌జీఎల్ అడ్తి ద్వారా వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్ క్వింటాకు రూ. 3,015 చొప్పున కొనుగోలు చేశారు. దీంతో రైతు కిషన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో మార్కెట్లో కనీస మద్దతు ధర కూడా పలకలేదని, కానీ ఇప్పుడు ఆశించిన దానికంటే అధికంగా వస్తోందని చెబుతున్నారు. రాష్ట్రంలో చికెన్ వినియోగం పెరిగిపోవడంతో కోళ్ల పెంపకం పెరిగిందని, కోళ్ల దాణా కోసం ఎక్కువగా మొక్కజొన్నలు వినియోగిస్తుండడంతో డిమాండ్ పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. అలాగే బిస్కెట్, మద్యం తయారీలో వాడకం, ఇతర ఆహార పదార్థాల తయారీలోనూ వినియోగం పెరుగడం ధరలు పెరుగడానికి కారణమని వ్యాపారులు తెలిపారు.



మార్కెట్‌కు మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతు కిషన్‌రావు

మార్కెట్‌లో మక్కల ధరలు ఇలా..

ధర	2020-21	2021-22	2022-23	2023-24
గరిష్ట	రూ.1,895	రూ.2,551	రూ.2450	రూ.3015
కనిష్ట	రూ.1,285	రూ.1,285	రూ.1000	రూ.1221

సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబరు 6: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వక్షోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించే రైతాంగ సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో జెండావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. అమర వీరుల యాదిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వక్షోత్సవాలను సెప్టెంబరు 1 నుంచి 17వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15న జనగామలో నిర్వహించే సాయుధ పోరాట సభకు రాజస్థాన్‌లోని సికార్ ఎంపీ అమ్రారామ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జోగు ప్రకాష్, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, గోపి, ఉపేందర్ పాల్గొన్నారు.

● రఘునాథపల్లి : జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం ముందు శుక్రవారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వక్షోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కడారి అయిలయ్య, అంజనేయులు, వీరాస్వామి, గట్టయ్య, తాళ్లపల్లి మహేందర్, ఆమనగంటి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : సాయుధ పోరాట వక్షోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ కోరారు. వక్షోత్స వాల్లో భాగంగా మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోదుడు అమరజీవి తోడంగల సోమయ్య సతీమణి తోడంగల లచ్చమ్మ చేతుల మీదుగా సీపీఎం జెండాను ఎగురవే శారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన మ ండలంలోని ఇప్పగూడెంలో 35 మంది కళాకారులతో జననాట్యమండలి ఆధ్వర్యంలో వీర తెలంగాణ నాటికలు నిర్వహించడంతో పాటు బహిరంగ సభను ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. నాయకులు కొడెపాక యాక య్య, గట్ల మల్లారెడ్డి, మల్లయ్య, మోహన్, కుర్ర ఉప్పలయ్య పాల్గొన్నారు.



జనగామలో జెండావిష్కరణలో పాల్గొన్న కనకారెడ్డి, తదితరులు

● పాలకుర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వక్షోత్సవాలను పురస్కరిచుకొని శుక్రవారం మండలంలోని పాలకుర్తి, తిర్మలగిరి, గూడూరు, దర్దెపల్లి గ్రామాల్లో సీపీఎం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య మాట్లాడారు. నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి ఉన్నారు.

● జఫర్‌గడ్ : సాయుధ పోరాటంపై మత రాజకీయాలు చేస్తున్న బీజేపీకి.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించే అర్హత లేదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆయన శుక్రవారం జఫర్‌గడ్‌లో జెండాను ఆవిష్కరించారు. పోరాట వారోత్సవాల సందదర్భంగా సీపీఎం మండల నాయకులు కాట సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య పలు సెంటర్లలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ ప్రతినిధులు గబ్బెట కొమురమ్మ, ముత్యాల కోమల, ఇల్లందుల భారతమ్మ, దుద్దుల స్వామి, లక్ష్మీ, శోభ, మంచోజు నారాయణ పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు

● బచ్చన్నపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారు, పోరాటంలో పాల్గొని ప్రజల పక్షాన నిలిచిన వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అన్నారు. ఆ మండలంలోని పోచన్నపేట, నక్కవాని గూడెం, లింగంపల్లి, మన్‌షాన్‌పల్లి, సాల్వాపూర్, గోపాల్‌నగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో సీపీఎం బృందం పర్యటిం చింది. జిల్లా వ్యాప్తంగా అమరుల ను స్మరిం చుకుంటూ కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు.

సొంత పనులకు జీపీ సిబ్బంది

- ఇంటి సామాన్లను మోయించిన ఎంపీడీవో

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6: వర్షాలు కురిసి డివిజన్ కేంద్రంలో పారిశుధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఘన్‌పూర్ జీపీసిబ్బంది పారిశుధ్య నివారణ పనులు చేయాల్సింది ఉండగా నూతనంగా విధుల్లో చేరిన ఎంపీడీవో విజయశ్రీ తన ఇంటి సమాన్లను జీపీ సిబ్బందితో మోయించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఘన్‌పూర్ ఎంపీడీవో ఉమాదేవి నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సూర్యాపేట జిల్లా కోదాడలో ఎంపీడీవోగా పనిచేసిన అనుముల విజయశ్రీ ఈ నెల 4న ఘన్‌పూర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. గురువారం రాత్రి కోదాడ నుంచి తన ఇంటి సామాన్లను డీసీఎంలో ఘన్‌పూర్‌లో తాను తీసుకున్న అద్దె ఇంటికి తీసుకు వచ్చారు. డీసీఎంలో తీసుకువచ్చిన సామాన్లను శుక్రవారం ఉదయం ఘన్‌పూర్ జీపీ సిబ్బందితో ఎంపీడీవో తన అద్దె ఇంట్లోకి మోయించిన వీడియో వాట్సాప్ గ్రూపులలో వైరలయింది. ఈ విషయమై ఎంపీడీవో విజయశ్రీని వివరణ కోరగా తన ఇంటి సామాన్లను మోయించడానికి గాను జీపీ సిబ్బందిని తాను పిలువలేదని, సామాన్లు తీయడానికి ఘన్‌పూర్‌లో ఉన్న కూలీలను పిలువమని చెప్పానని కూలీలు వచ్చారని, వారికి నేను కూలీ డబ్బులు సైతం ఇచ్చానని తెలిపారు. జీపీ సిబ్బందిని ఎవరు పంపారో ఎందుకు వచ్చారో తనకు సమాచారం లేదని, తాను కూలీలకు డబ్బులు ఇచ్చి సామాన్లు మోయించు కున్నానని సంబంధిత ఆధారాలు ఉన్నాయని తెలిపారు.



డీసీఎంలో నుంచి సోపాలు దించుతున్న జీపీ సిబ్బంది

ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో మట్టి విగ్రహాల తయారీ



ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో మట్టి విగ్రహాలతో విద్యార్థులు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను తయారీ చేశారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 200 విగ్రహాలు తయారు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ సి.ఉపేందర్‌రెడ్డి తెలిపారు.

సెయింట్ పాల్స్ స్కూల్‌లో ...

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: గణేష్ చతుర్థి పర్వదినం సందర్భంగా సెయింట్ పాల్స్ స్కూల్‌లో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ మరియ జోసెఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. పర్యావరణంలో భాగంగా మట్టి విగ్రహాలు వాడితే పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందన్నారు.



మట్టి గణపతులతో విద్యార్థులు

పార్లమెంటులో చట్టం ప్రవేశపెట్టినందుకు నిరసన

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డ్ అమిట్‌మెంట్ బిల్లుకు నిరసనగా ముస్లిం మైనారిటీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఏక్‌మినార్ మక్క మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ డెవలప్‌మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జమాల్ షరీఫ్ మాట్లాడుతూ ఈ చట్టం వల్ల మైనారిటీల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని, ఇట్టి బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఖాలిద్ సయీద్, రఫే మతీన్, అఫ్జల్, ఆరిఫ్, కమాలుద్దీన్, ముజ్జు, సల్మాన్, కలీమ్, ఇమ్మద్, సలీమ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్, సెప్టెంబరు 6: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీకేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బైరు మల్లయ్య నాల్గవ వర్ధంతి వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడారు. కార్యక్రమంలో మార్క ఉపేందర్, దాసగాని సుమ, శివరాజ్, నర్సయ్య, లలిత, కళ్యాణి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్‌పెట్టాలి

లింగాలఘణపురం, సెప్టెంబరు6: పరిసరాల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలతో కూడిన పోషకాహారంతో కిశోరబాలికల్లో రక్తహీనతకు చెక్ పెట్టొచ్చని జిల్లా సంక్షేమాధికారి జెట్టి జయంతి అన్నారు. శుక్రవారం లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామాన్ని సందర్శించిన డీడబ్ల్యువో పోషన్‌మాసోత్సవం సందర్భంగా పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే బాలామృతం ప్రయోజనాలను వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హంసమ్మ, హైస్కూల్ హెచ్‌ఎం యాదగిరి, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం చంద్రంఅంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత గల మండపాలు వేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 6 : గణపతి ప్రతిమలు కూర్చుండ బెట్టే ప్రదేశంలో మండపాలు నాణ్యమైనవిగా ఏర్పాటు చేయాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రి పూట అక్కడే నిద్రించే విధంగా కమిటీ బాధ్యులు చూడాలని అన్నారు. మండపాల్లో భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక వేల అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముం దు జాగ్రత్తలో భాగంగా మండపం దగ్గరలో రెండు బకెట్ల నీటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల్లో మద్యం సేవించ డం, పేకాట, లక్కీ డ్రా లాంటి నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయరాదని సూచించారు. మండపాలను రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయాలని సూచించారు. ఎస్సైలు సాయి ప్రసన్న కుమార్, లింగారెడ్డి, సిబ్బంది సోమిరెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

● స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ పరిధిలో గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆర్డీవో వెంకన్న తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవో, తహసీల్దార్, పోలీసు , విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో పలు సూచనలు చేశారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు శాంతిభద్రతలకు ఆటంకాలు రాకుండా తగు చర్యలు తీసుకో వాలన్నారు. ఏసీపీ భీంశర్మ, సీఐ వేణు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డును నిర్మాణం చేయాలి

లింగాలఘణపురం, సెప్టెంబరు 6: లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం వద్ద ఇటీవల భారీ వర్షాలకు తెగిపోయిన జనగామ-పాలకుర్తి రోడ్డుపై తాత్కాలిక డైవర్షన్‌రోడ్డును వెంటనే నిర్మాణం చేసి రాకపోకలను పునరుద్ధరించాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రఘునాథపల్లి రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వంశీధర్‌రెడ్డి పటేల్‌గూడెం వద్ద ధ్వంసమైన రోడ్డును పరిశీలించారు. వారం రోజులుగా పూర్తిగా రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, బోయిని రాజు, దూసరి గణపతి, లొక్కుంట్ల ప్రవీణ్, నీలం మోహన్, బత్తిని అశోక్, బుషిగంపల అంజనేయులు, ఉప్పల మధు పాల్గొన్నారు.

తాటికొండలో ఎలుగుబంటి సంచారం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6: మండలంలోని తాటికొండ గ్రామంలోని పంట చేళ్ల సమీపంలో ఎలుగుబంటి సంచరించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామ శివారులోని గుట్టల దిగువన గల పంట చేనులోకి ఎలుగుబంటి రావడంతో సమీపంలోని రైతులు బెంబేలెత్తారు. పగటి సమయంలో ఎలుగుబంటి సంచరించడంతో నిత్యం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫారెస్టు అధికారులు పట్టుకెళ్లాలని రైతులు కోరుతున్నారు.



చేలల్లో తిరుగుతున్న ఎలుగుబంటి

శ్రీపతిపల్లిలో వివాదాస్పద భూముల సర్వే



అసైన్డ్ భూములను సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

చిలుపూర్, సెప్టెంబరు 6 : మండలంలోని శ్రీపతిపల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన బాధిత రైతులకు న్యాయం చేసామని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలువల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీపతిపల్లి రెవెన్యూ పరిధిలో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్ఐ కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ పరిధిలోని 44, 45, 61, 62, 63, 66, 68, 69 తదితర సర్వేనంబర్లలో 1980 సంవత్సరంలో గ్రామానికి 40 మందికి ప్రభుత్వ భూములను అసైన్డ్ చేయడం జరిగిందన్నారు. 2018లో నలుగురి లబ్ధిదారులకు చెందిన భూమి కబ్జాకు గురైందని వివరించారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనల మేరకు, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న ఆదేశానుసారం అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను గుర్తించామని, త్వరలోనే బాధితులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. బాధిత రైతులు పోతుగంటి పోషయ్య, నీల లింగయ్య, నీల రాజుతో పాటు, స్థానిక కాంగ్రెస్ నాయకులు రంగు రమేష్, మోతె మహేశ్, పోలబోయిన నరేష్, మోతె ఉపేందర్, నాగపురి చంద్రయ్య, మోతె రజనీకాంత్, పంగ రాంచందర్, పంగ ఆంజనేయులు, తిప్పారపు వెంకటమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

పారదర్శకంగా సామాజిక తనిఖీని నిర్వహించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6: ఈజీఎస్ సామాజిక తనిఖీని సంబంధిత సిబ్బంది గ్రామాల వారిగా పారదర్శకంగా నిర్వహించాలని సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ జీవన్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, డీఆర్‌పీలు, వీఆర్‌ఎపీలతో సామాజిక తనిఖీ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జీవన్ పాల్గొని మాట్లాడారు. 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా గ్రామాల వారిగా చేపట్టిన ఉపాధిహామీ పనుల పై ఈ నెల 7వ తేది నుంచి సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా గ్రామాల వారిగా డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్స్, విలేజ్ రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. వివరాలు నమోదు చేసిన తరువాతి నివేదికను తమకు అందిస్తారని పేర్కొన్నారు. లోటుపాట్లు దొర్లుతే సంబంధిత సిబ్బందికి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. సోషల్ ఆడిట్‌లో పాల్గొనే సిబ్బంది ప్రతీ అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో నర్సింగరావు, ఏపీవో ప్రేమయ్య, సెక్రటరీలు శ్రీకాంత్, సత్యనారాయణ, నరేష్, సంతోష్, అశోక్, జేసుమణి, భవాని పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జితేందర్‌రెడ్డి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా కల్లూరి జితేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో రాష్ట్ర నాయకులు ధర్మేంద్ర పరిశీలకునిగా ఎన్నికలు నిర్వహించి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జనగామ డీఐఈవో, దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరి జితేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా చాగంటి శ్రీనివాస్, కార్యదర్శిగా జి.మల్లేష్, లేడీస్ సెక్రటరీగా సునంద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 6: హైదరాబాద్‌లోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో ఈ నెల 9న(సోమవారం) ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కాలేజీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి చేనేత కార్మికులతో పాటు పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని పద్మశాలీ సంఘం జిల్లా నాయ కుడు రాపోలు రామ్మూర్తి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న జరిగే కార్యక్రమంలో హ్యాండ్లూమ్, చేనేత త్రిఫ్ట్ ఫండ్, భీమా చెక్కులను చేనేత కళాకారులకు సీఎం అందజేస్తారని తెలిపారు. మండలం నుంచి ఉదయం 6 గంటలకు ఉచిత ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు కర్నికొండ వెంకటేశ్వర్లు, చింతకింది బిక్షపతి, సిద్దయ్య, భాస్కర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాల్కూరికి పేరు పెట్టాలి

పాలకుర్తి, సెప్టెంబరు 6: తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కూరికి సోమనాథుడిపేరు పెట్టాలని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, పాలకుర్తి సర్పంచ్ గంగు కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలుగు విశ్వవి ద్యాలయానికి పాల్కూరికి సోమనాథుడు పేరు పెట్టడమే సమంజసమని ఈ ప్రాంత ప్రజలు బలంగా కోరుతున్నారని అన్నారు. తెలంగాణలో తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఐటీఐ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు గడువు 18

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, సెప్టెంబరు 6: ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐల్లో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి 2024-25 సంవత్సరానికి విద్యార్థులు ఈ నెల 18 వరకు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రైవేటు ఐటీఐల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లలమర్రి వెంకటేశం కోరారు. శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్మిషన్ల కోసం పదో తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 18వ తేదీ లోగా ఐటీఐ.తెలంగాణ.గవ్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయవచ్చన్నారు. 2024లో టెన్త్ పాసైన వారికి ఐటిఐలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. దరఖాస్తు చేయడానికి టెన్త్ మెమో, కులం, స్టడీ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు ఫోటో, సెల్ నంబర్, ఈ మెయిల్ అవసరమన్నారు. జి.చెన్నయ్య, బచ్చు శ్రీమన్నారాయణ, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6: ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఘన్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జనార్ధన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పాంనూర్ గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. శిబిరంలో భాగంగా 80మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా లాంటి జ్వరాలు వస్తున్నాయని ప్రజలు పరీక్షలు చేయించుకొని సరైన మందులు వాడాలని కోరారు. సీహెచ్‌వో సీహెచ్ వెంకటస్వామి, సూపర్‌వైజర్ సునంద పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

జఫర్‌గడ్, సెప్టెంబరు 6 : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు రీచవేణి కిరణ్‌కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కిరణ్ కుమార్‌ను ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్, ఉపాధ్యాయులు శాలువా లు, మెమెంటోలు, బహుమతులతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, పావని, సంధ్య, జ్యోత్స్న, వెంకటేశ్వర్లు, మనోజ్‌కుమార్, శశికుమారి, నాగలక్ష్మీ, భూక్య నరేశ్, పాష పాల్గొన్నారు.

జీపు యాత్రను జయప్రదం చేయాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 18, 19, 20 తేదీలలో నిర్వహించే జీపుయాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం కోరారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ధర్మభిక్షం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు తెలుసుకొనేందుకు జీపుయాత్ర చేపడుతున్నామన్నారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంటుం దన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్, జిల్లా నాయకులు యాకన్న, సుమ, ఆర్యా, సురేఖ, అక్షయ, కీర్తన, మానస, పూజ పాల్గొన్నారు.

ఎలుకల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చిలుపూర్, సెప్టెంబరు 6 : కుటుంబ కలహాల నేపథ్యంలో ఎలుకల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కృష్ణాజీ గూడెంలో జరిగింది. శుక్రవారం ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ నాయుడుపంపు ఏరియాకు చెందిన నాయ శంకర్ (43) తన సతీమణి సుమిత్ర, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి మండలంలోని కృష్ణాజీగూడెం సమీపంలోని ఎనబోయిన రాజుకు చెందిన పౌల్ట్రీఫాంలో పని చేస్తున్నారు. తాగుడుకు బానిసైన శంకర్ ఫాంలో పనులు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం అతిగా మద్యం సేవించిన శంకర్ భార్యతో గొడవపడి అదే మత్తులో ఎలుకల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతడిని ఎంజీఎంకు తరలించగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఎల్ఐసీ పై అవగాహన కలిగి ఉండాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: విద్యార్థులు ఎల్ఐసీ పై అవగాహన కలిగి ఉండాలని ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బి.హరిలాల్ అన్నారు. భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసీ) 68 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. జనగామ జిల్లా కేంద్రంలోని బ్రాంచ్‌లో ఈ మేరకు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. శుక్రవారం ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బి.హరిలాల్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందన్నారు. బహుమతులు అందుకున్న వారిలో ఏకశిల పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు తేజశ్రీ,సాకేత్ ఉన్నారు.

మతసామరస్యాన్ని పెంపొందించుకోవాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 6: మతసామరస్యాన్ని పాటిస్తు హిందూ, ముస్లింలు సోదరభావాన్ని పెంపొందించుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సిహెచ్.విమల అన్నారు. వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ సందర్భంగా హిందూ, ముస్లింలు సోదర భావంతో ఉండాలని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన హిందూ, ముస్లీం పెద్దలతో పాటు గ్రామ స్థాయి రాజకీయ పార్టీల నాయకలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఇన్‌చార్జి తహసీల్దార్ సిహెచ్.విమల మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ పండుగ ఉత్సవాలను హిందూ, ముస్లీంలు సోదర భావంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఎంపీవో వెంకటేశ్వర్లు, నాయకులు ఎండి.బాషమియా, పోకల శ్రీనివాస్, రాజ్‌కుమార్, రఫీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల సంబురాలు

జఫర్‌గడ్, సెప్టెంబరు 6 : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో గాంధీ సెంటర్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పి.సదయ్యగౌడ్, టౌన్ అధ్యక్షుడు నీలం రాజయ్య, నాయకులు మర్రి రమేశ్, రాజ్‌కుమార్, మేరుగు ఎల్లగౌడ్, యాకయ్య, వెంకట్రాంనర్సయ్య, తదితర నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గడ్‌లో బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు

సర్వేపల్లి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 6: ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎందరికో ఆదర్శప్రాయుడని జనగామ డీఈవో కె.రాము అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు తన తండ్రి దామోదర్‌రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన రాధాకృష్ణన్ విగ్రహాన్ని డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి విగ్రహాన్ని పాఠశాలలో నెలకొల్పడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా విగ్రహదాత శ్రీనివాసరావును డీఈవో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మా నాన్న ఒక మంచి ఉపాధ్యాయునిగా పనిచేసి ఎంతో మందికి మార్గదర్శకునిగా నిలిచా రని, ఆయన స్మారకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ యాస్మిన్‌బీ, ఏసీజీ రవికుమార్, ఉపాధ్యాయులు భూపతి, కరుణ, అనిత, చంద్రశేఖర్‌రావు, రమేష్, చంద్రకళ, నరేందర్, లక్ష్మి, ఉపేందర్‌రెడ్డి, లింగం, శేషుకుమార్, రత్నాకర్, విజయనిర్మల, తహెరా మసూద్ బేగం, లలిత, సత్యా, సతీష్, సందీప్, రాజేశ్ పాల్గొన్నారు.

● లింగాలఘణపురం : తరగతి గదిలో నాలుగు గోడల మధ్య విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలస్థాయి ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన అభినందన సన్మాన సభకు మండల నోడల్ అధికారి పడాల విష్ణుమూర్తి అధ్యక్షత వహించగా స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి సర్వ విజ్ఞానాన్ని ప్రసాదించే బలమైన శక్తి ఉపాధ్యాయుడికే సొంతమన్నారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యా యులు కృష్ణమూర్తి, వకులాదేవి, నవీన్‌కుమార్, బాల కరుణ, అనురాధ, రజని, జ్యోతి, శిరీష, పూర్ణిమ, రాములు, పరుశరాములు, మహిపాల్‌రెడ్డి, మర్రెడ్డి, సబిత, సమీరా నిషాత్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



సర్వేపల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో కె.రాము

● పాలకుర్తి : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఎంపీడీవో రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానం చేశారు. మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బైకాని వెంకటయ్య, చిదురాల శ్రీనివాస్, సంధ్యారాణి, బాబయ్య, శేషగిరిరావు, అశోక్, శైలజ, శోభారాణి, షరీఫ్, మనోహర్, రమేష్, విజయేందర్, కిషన్, సునీత, అరుణ, మల్లేష్ ఉన్నారు.



లింగాలఘణపురంలో అధికారుల చేత సన్మానం అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు